నమస్తే తెలంగాణ
నిజామాబాద్, ఆదివారం 25 ఫిబ్రవరి 2024
SUNDAY, FEBRUARY 25, 2024

మగ్గం ఉచిత శిక్షణ ప్రారంభం

కోటగిరి, ఫిబ్రవరి 24 : మండలకేంద్రంలో అభయ ఆధ్వర్యంలో మగ్గం ఉచిత శిక్షణ శిబిరాన్ని తహసీల్దార్ సునీత, ఐసీడీఎస్ బోధన్ ప్రాజెక్టు జానకి శనివారం ప్రారంభించారు. నెల రోజుల పాటు 30 మంది మహిళలకు శిక్షణ ఇస్తారని తెలిపారు. బ్యూటీపార్లర్ నిర్వహణపై కూడా శిక్షణ ఉంటుందని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కో–ఆర్డినేటర్ రమేశ్‌బాబు, సూపర్‌వైజర్ మణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి

కోటగిరి, ఫిబ్రవరి 24 : ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని డ్వామా పీడీ సాయాగౌడ్ అన్నారు. మండల పరిషత్ సమావేశపు హాలులో ఉపాధి హామీ పనితీరుపై శనివారం సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి 100 మందికి పైగా కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో మొక్కలపై శ్రద్ధ వహించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, ఏపీఎం గంగారాం, టీఏ, ఏఎఫ్‌లు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఇందల్వాయి, ఫిబ్రవరి 24 : ఇందల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నల్లవెల్లి గ్రామశివారులో వీధి చెరువు రైల్వేట్రాక్ పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. పొలాలకు వెళ్తున్న రైతులు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని రైల్వే పోలీసులకు సమాచారమందించారు. రైల్వే పోలీసులు పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర దవాఖానకు తరలించారు. మృతుడి వివరాలు తెలియరాలేదు.

గూపన్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్ పరిశీలన

సారంగాపూర్, ఫిబ్రవరి 24 : రూరల్ మండలంలోని గూపన్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌ను సమగ్ర శిక్షా సోషల్ ఆడిటర్ నాగరాజు శనివారం పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని, బాగా చదువుకోవాలని సూచించారు. మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం, తరగతి గదుల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని సూచించారు. ఆయన వెంట హెచ్‌ఎం శకుంతలాదేవి, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీడ్స్, ఎరువులు సబ్సిడీపై అందించాలి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బోధన్, ఫిబ్రవరి 24: నిజాంషుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణలో భాగంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చైర్మన్‌గా బోధన్‌కు వచ్చిన కమిటీకి శనివారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ వామపక్ష పార్టీల నాయకులతో కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. చెరుకు రైతులకు విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై అందించాలని, చెరుకు టన్నుకు రూ.4,500 అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు బండారి మల్లేశ్, బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, నాయకులు సుల్తాన్ సాయిలు, సీపీఎం నాయకులు శంకర్‌గౌడ్, ఏశాల గంగాధర్, గోపి, వరదయ్య, పోశెట్టి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి సర్వే పరిశీలన

నవీపేట, ఫిబ్రవరి 24: బీబీ నేషనల్ హైవే నిర్మాణంలో కోల్పోయిన అటవీ శాఖ భూములకు బదులు ప్రభుత్వ భూమిని బదిలీ చేస్తామని నిజామాబాద్ ఆర్డీవో రాజేందర్ అన్నారు. శనివారం మద్దేపల్లి శివారులో ప్రభుత్వ భూమి సర్వేను ఆర్డీవో పరిశీలించారు. సర్వే పూర్తి కాగానే ఫారెస్టు శాఖకు 30 ఎకరాల ప్రభుత్వ భూమిని అందజేస్తామని స్పష్టం చేశారు.

సమాజ అభివృద్ధికి పాటుపడాలి

శక్కర్‌నగర్, ఫిబ్రవరి 24: విద్యార్థులు విద్యతోపాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం బోధన్ మండలంలోని చిన్నమావంది గ్రామంలో బోధన్ ఉషోదయ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చివరి రోజు శనివారం నిర్మల్ ప్రభుత్వ దవాఖాన వైద్యుల బృందం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

మాక్లూర్, ఫిబ్రవరి 24: మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామంలో ఉన్న అపురూప వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. మూడో రోజు శనివారం వివిధ పూజలు నిర్వహించామన్నారు.

భీమ్‌గల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చిరంజీవి ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శనివారం నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. – భీమ్‌గల్, ఫిబ్రవరి 24

కన్నుల పండువగా రాములోరి చక్రతీర్థం

ఖిల్లా డిచ్‌పల్లి ఆలయ ఆవరణలో నిర్వహించిన జాతరతో పాల్గొన్న భక్తులు

కొలిప్యాక్‌లో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 24 : డిచ్‌పల్లి ఖిల్లా రామాలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం సీతారామచంద్రులకు చక్రతీర్థం కార్యక్రమాన్ని భక్తజనం మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. సీతాసమేతంగా స్వామివారు వన విహారం చేశారు. దేవతామూర్తులకు ప్రత్యేకపూజలు, అభిషేకాలు, నిత్య హోమం, అవభృతస్నానం నిర్వహించారు. సాయంత్రం గజసేవ,

వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

నివేదన, హారతి, మంత్రపుష్పం, అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాతరలో సందడి నెలకొన్నది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జంగం శాంతయ్య, సభ్యులు గడ్డం నర్సారెడ్డి, సున్నం పోశెట్టి, సూర మాధురి, ఆసది జితేందర్, తాజా మాజీ సర్పంచ్ గడ్డం రాధాకృష్ణారెడ్డి, బూస సుదర్శన్, దాసు, విండోమాజీ చైర్మన్ గజవాడ జైపాల్, వీడీసీ కోశాధికారి తోట చిన్నసాయిలు, వారాల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కొలిప్యాక్‌లో రథోత్సవం

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 24 : మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో ఆనందగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఉత్సవాల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు, రథోత్సవం నిర్వహించారు. అర్చకుడు దండల మోహన్‌శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ప్రశాంత్, వైస్‌చైర్మన్ గడ్డం ముత్తెన్న, బాలయ్య, మాజీ ఎంపీపీ డీకొండ శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న క్రాఫ్ట్ కార్నివాల్

విద్యార్థులు తయారుచేసిన వస్తువులను పరిశీలిస్తున్న మేయర్ నీతూకిరణ్

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 24 : జిల్లాకేంద్రంలోని సెయింట్ జెవియర్స్ పాఠశాలలో క్రాఫ్ట్ కార్నివాల్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ నీతూకిరణ్ హాజరై పనికి రాని వస్తువులతో విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనలను తిలకించారు. వాతావరణ కాలుష్యం ఏర్పడకుండా పనికిరాని వస్తువులను వినియోగించి వివిధ వస్తువులను తయారు చేయడమే క్రాఫ్ట్ కార్నివాల్ అని పాఠశాల చైర్మన్ నర్సింహారావు, ప్రిన్సిపాల్ లతాగౌడ్ తెలిపారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 24 : మండల కేంద్రంలోని ఏడో బెటాలియన్‌లో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న డీఎస్పీ విష్ణుమూర్తి, ఏవో హంసరాణిని కమాండెంట్ రాంప్రకాశ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ భాస్కర్‌రావు, ఆర్‌ఐలు వెంకటేశ్వర్లు, ఎం.నరేశ్, ఆర్.ప్రహ్లాద్, ఆర్‌ఎస్సైలు, సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నేరవేర్చాలి

- రైతు రుణమాఫీ, మహిళలకు పెన్షన్ సంగతేంటి?
- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

వినాయక్ నగర్, ఫిబ్రవరి 24 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని, రైతు రుణమాఫీ, మహిళలకు పెన్షన్ సంగతేంటని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లాకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడితే ఆరు గ్యారెంటీలు అంటున్నదని, వాటితో పాటు మ్యానిఫెస్టోలో ఉన్న హామీల సంగతేంటని ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు రూ.2,500 పెన్షన్, నిరుద్యోగ భృతిని ఎన్నికల కోడ్‌కు ముందే అమలుచేయాలని డిమాండ్ చేశారు. నగరంలో అండర్ గ్రౌండ్ కోసం రూ.162 కోట్లు, వాటర్ సప్లయ్ కోసం రూ. 217 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని, వాటితో పనులు పూర్తయ్యేలా చూస్తానన్నారు.

ఆత్మహత్య కేసులో ఏడుగురి రిమాండ్

సిరికొండ, ఫిబ్రవరి 24 : మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పాడేండ్ల లక్ష్మి (47) చెరువులో దూకి ఇటీవల ఆత్మహత్య చేసుకున్నది. ఈ కేసులో కొండాపూర్ గ్రామానికి చెందిన పాడేండ్ల చిన్నరాజన్న, పాడేండ్ల రమేశ్, పెంటయ్య, బొడ్డు రాములు, గున్నాల చంద్రయ్య, గంగారాం, సుబ్బుపై శనివారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. ఆత్మహత్యకు ముందు లక్ష్మి వారి బంధువులతో మాట్లాడిన ఫోన్ రికార్డింగ్‌లో వీరి పేర్లను ప్రస్తావించడంతో ఐపీసీ సెక్షన్ 306 కేసు నమోదు చేశామని వెల్లడించారు.

సంక్షిప్తంగా..

- ధర్పల్లి, ఫిబ్రవరి 24 : ధనంబండ తండాలో ఉపాధిహామీ పనులు, పల్లెప్రకృతి వనాన్ని ఎంపీడీవో బాలకృష్ణ శనివారం పరిశీలించారు.
- ధర్పల్లి, ఫిబ్రవరి 24 : దుబ్బాక గ్రామ పరిధిలో నల్లగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షికోత్సవాలు కొనసాగుతున్నాయి. రెండో రోజు శనివారం ఆలయంలో ప్రత్యేకపూజలు, అన్నదానం నిర్వహించారు. రాత్రి పల్లకీసేవ, భజన కార్యక్రమాలు చేపట్టారు.
- ఇందల్వాయి, ఫిబ్రవరి 24 : చంద్రాయన్‌పల్లిలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ వార్షికోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. స్వామివారికి అభిషేకాలు, పూజలు, యజ్ఞం నిర్వహించారు. రెండు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు, వీడీసీ సభ్యులు తెలిపారు.
- ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 24 : జిల్లా బీసీ ఉద్యోగుల సంఘ సమావేశాన్ని నగరంలోని సంఘ భవనంలో శనివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కరిపె రవీందర్ మాట్లాడుతూ.. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ కల్పించేలా రాష్ట్ర నాయకులతో కలిసి పోరాటం చేద్దామన్నారు. 36 శాఖలకు చెందిన బీసీ ప్రతినిధులు పాల్గొనగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.
- ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి24: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా వచ్చిన ఎంపీడీవో సాయిరాంను బీఆర్‌ఎస్ నాయకులు శనివారం సన్మానించారు. బీఆర్‌ఎస్‌కు చెందిన ఆలూర్ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్మూర్ మండల యువజన అధ్యక్షుడు అగ్గు క్రాంతి పాల్గొన్నారు.
- మాక్లూర్, ఫిబ్రవరి24: ముల్లంగి(బీ), బొంకన్‌పల్లి, గొట్టుముక్కల గ్రామాల్లో శనివారం సంకరజాతి ఆవులకు థిలేరియాసీస్ వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి కిరణ్‌దేశ్‌పాండే తెలిపారు. మాక్లూర్ పశువైద్యాధికారి ఉమామసాహెర్, వినీత, గంగాజమున, సిబ్బంది పాల్గొన్నారు.
- మోర్తాడ్, ఫిబ్రవరి24: పాస్టర్స్ మండల కమిటీని శనివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా సామ్యేల్, ప్రధాన కార్యదర్శిగా ఇశ్రియేల్, కోకార్యదర్శిగా విజయ్, కోశాధికారిగా మేషన్ ఎన్నికయ్యారు. నూతనంగా కమిటీని సభ్యులు సన్మానించారు.
- మోర్తాడ్, ఫిబ్రవరి24: తిమ్మాపూర్ శివారులోని బుద్ధవిహార్ ఆశ్రమంలో శనివారం మాఘ పౌర్ణమిని నిర్వహించారు. మోక్షానంద మహర్షి ఉపాసకులడు బౌద్ధ చరిత్రలో ప్రతి పౌర్ణమికి ప్రత్యేక విశిష్టతలు ఉన్నాయని వివరించారు.
- నవీపేట, ఫిబ్రవరి 24: జిల్లా కేంద్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పలు మండలాలకు చెందిన 15 మంది యువ రైతులకు వారం రోజుల పాటు శిక్షణ నిర్వహించారు. నవీపేట మండలం రాంపూర్ గ్రామం నుంచి యువ రైతు మాజీ సర్పంచ్ అల్లం రమేశ్ ఈ శిక్షణకు హాజరయ్యారు.
- రెంజల్, జనవరి 24: స్థానిక ఆదర్శ పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకునేందుకు మార్చి 2వరకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ బలరాం తెలిపారు. 6వతరగతిలో 100 సీట్లు, 7వ తరగతి నుంచి 10 వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం www.telanganams.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.
- మోర్తాడ్/శక్కర్‌నగర్, ఫిబ్రవరి24: మోర్తాడ్‌లో శనివారం దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంత్ రవిదాస్ మహరాజ్ జయంతిని నిర్వహించారు. ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఉమేశ్, దళిత సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మల్లూరి రాజారాం, నాయకులు పాల్గొన్నారు. బోధన్ పట్టణం రాకాసీపేట్, అంబేద్కర్ చౌరస్తాలో మోచీ సంఘం ఆధ్వర్యంలో సంత్ రవిదాస్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మోచీ సంఘం అధ్యక్షుడు కొండ్లెపు సాయిలు, సభ్యులు పాల్గొన్నారు.
- బోధన్ రూరల్, ఫిబ్రవరి 24: కొప్పర్తిక్యాంప్ గ్రామంలో శనివారం లక్ష్మీ తిరుపతమ్మ కల్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

నేటి నుంచి మార్కండేయ ఉత్సవాలు

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 24 : నగరంలోని కోటగల్లీ మార్కండేయ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఈనెల 25 నుంచి 29వ తేదీ వరకు ప్రాణప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నట్లు నగర పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య తెలిపారు. మార్కండేయ ఆలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 25 నుంచి 29వ తేదీ వరకు చేపట్టే ప్రత్యేక పూజాకార్యక్రమాలను వివరించారు. జగద్గురు విద్యారణ్య భారతీ స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సమావేశంలో పద్మశాలీ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పూల్గం హన్మాండ్లు, నగర సంఘ బాధ్యులు గంట్యాల వెంకటనర్సయ్య, దాసరి గుండయ్య, కైరంకొండ విఠల్, బింగి మోహన్, ఆలయ కమిటీ చైర్మన్ దేవదాస్, సిలివేరి శంకర్, చింతల గంగాదాస్, తుమ్మ నాగభూషణం పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో మీసేవ ఆపరేటర్ల ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో రాజేందర్ హాజరై మాట్లాడారు. అధికారులు పాల్గొని పలు సర్వీసులపై అవగాహన కల్పించారు. –ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 24

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

సిరికొండలో నిరసన తెలుపుతున్న సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు

డిచ్‌పల్లి/ సిరికొండ/ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి 24 : కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలను అవలంబిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలు మండలాల్లో దిష్టిబొమ్మలను దహనం చేశారు. డిచ్‌పల్లిలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సాయాగౌడ్ ఆధ్వర్యంలో, సిరికొండలోని తెలంగాణ చౌరస్తా వద్ద సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేశ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఢిల్లీలో నిరసన తెలుపుతున్న రైతులపై దాడులు బాధాకరమని, ప్రజలు రైతులకు అండగా నిలవాలని కోరారు. ఢిల్లీ రైతుల నిరసనలో మృతిచెందిన రైతు శుభకరణ్‌సింగ్‌కు ఆర్మూర్‌లో మామిడిపల్లి భగత్‌సింగ్ చౌరస్తా వద్ద ఐఎఫ్‌టీయూ నాయకులు నివాళులర్పించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు, నాయకులు పాల్గొన్నారు.

చందూర్‌లోని విక్టరీ పాఠశాలలో ఫేర్‌వెల్ పార్టీని శనివారం నిర్వహించారు. 9వతరగతి విద్యార్థులు 10వతరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. – చందూర్, ఫిబ్రవరి 24

ఘనంగా జాతరలు

కమ్మర్‌పల్లి/బాల్కొండ/ఏర్గట్ల/ఎడపల్లి/బోధన్ రూరల్, ఫిబ్రవరి 24: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో శనివారం శ్రీగిరి క్షేత్రంలోని బ్రహ్మంగారి గుట్టపై శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జాతర ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం, రథోత్సవం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రథోత్సవంలో కోలాట కళాకారులు నృత్య ప్రదర్శనతో అలరించారు. భక్తులకు అన్నదానం చేశారు. భీమ్‌గల్ సీఐ నాగపురి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి భక్తులకు భోజనం వడ్డించారు. బాల్కొండ మండల కేంద్రంలో మల్లన్న జాతర ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం స్వామివారి కల్యాణం, రథోత్సవం, బోనాలు, నైవేద్యం, జాతర నిర్వహించారు. ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని మల్లయ్య ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఏర్గట్ల మండల కేంద్రంలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి రథోత్సవం, జాతర నిర్వహించారు. శనివారం అన్నదానం చేశారు. ఎడపల్లి మండలంలోని జానకంపేట్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో శనివారం వీరభద్ర స్వామి ఆలయ జాతర సందర్భంగా కుస్తీపోటీలు నిర్వహించారు.

కమ్మర్‌పల్లిలో కోలాట ప్రదర్శన..

ఎడపల్లి మండలంలోని జానకంపేటలో రథోత్సరం..

బోధన్ మండలం కల్దుర్కిలో కుస్తీపోటీలు..

పోటీలను ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ హన్మాండ్లు

నాళేశ్వర్‌లో క్రీడాపోటీలు ప్రారంభం

నవీపేట,ఫిబ్రవరి 24: నాళేశ్వర్ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్, వాలీబాల్ పోటీలను బినోలా సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు, తాజా మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్ శనివారం ప్రారంభించారు. వారం రోజులపాటు పోటీలు నిర్వహించి ప్రథమ బహుమతి తాజా మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్ రూ.7777, ద్వితీయ బహుమతి తాజీ మాజీ ఉప సర్పంచ్ రూ. 6666 అందజేస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు.

'పంట పొలాల నుంచి రోడ్డు వద్దు'

వేల్పూర్, ఫిబ్రవరి 24 : జాతీయ రహదారి విస్తరణ పనులు పంట పొలాల నుంచి చేయవద్దని మండలంలోని అంక్సాపూర్ రైతులు అధికారులకు విన్నవించారు. శనివారం రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు సర్వే చేయడానికి గ్రామానికి వచ్చారు. సర్వేకు గ్రామస్తులు సహకరించలేదు. ప్రస్తుతమున్న రోడ్డునే వెడల్పు చేయాలి కోరారు.

'ఐ ఓట్ ఫర్ ష్యూర్'

2కే రన్‌లో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి24: పట్టణంలో శనివారం ఐ ఓట్ ఫర్ ష్యూర్ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ గజానన్, కమిషనర్ రాజు, ఎస్‌హెచ్‌వో రవి కుమార్ జెండాను ఊపి 2కే రన్‌ను ప్రారంభించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఐ ఓట్ ఫర్ ష్యూర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మామిడిపల్లి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో రాజ గంగారాం, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RAMECCC, KNAR ఎస్టేట్, గోడౌన్ రోడ్, నిజామాబాద్ జిల్లా

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వినాయకుల బావి శాఖ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 మరియు చట్టంలోని సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత మరియు హామీదారుకు 14-02-2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 14-12-2023 నాటికి **రూ. 29,67,713/- (ఇరవై తొమ్మిది లక్షల అరవై ఏడు వేల ఏడు వందల పదమూడు రూపాయలు మాత్రమే) + వడ్డీ & వ్యయాలను** తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీత: చల్లా ప్రణతి, తండ్రి చల్లా రమేష్, ఇం.నం. 6-7-22, సుభాష్ నగర్, RK టాకీస్ రోడ్, నిజామాబాద్-503002 మరియు MBL రెసిడెన్సీ, ఫ్లాట్ నం. 103, గ్రౌండ్ ఫ్లోర్, అంబేద్కర్ కాలనీ, వినాయక్ నగర్, నిజామాబాద్-503001. **A/c. No. 41037384954, 41037385108.**

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని 19-02-2024న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు 19-02-2024 నాటికి **రూ. 28,98,978/- (ఇరవై ఎనిమిది లక్షల తొంభై ఎనిమిది వేల తొమ్మిది వందల డబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు 20-02-2024 నుండి దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలను కలిపి సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వినాయకుల బావి శాఖ** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజామాబాద్, వినాయక్‌నగర్, అంబేద్కర్ కాలనీ వద్ద బ్లాక్ నం.1, వార్డ్ నం.1లోగల MP.No. 1-1-312/103, సంబంధిత పాత నం. 1-1-2/15E/1 కలిగిన 473.916 చ.గజాలు లేదా 398.749 చ.మీటర్లలో ఖాళీ ప్లాట్ నం. 9/B, 10/B & 10/Aలో నిర్మించిన 40.09 చ.గజాలు లేదా 33.51 చ.మీటర్ల విస్తీర్ణపు భూమి అవిభాజ్యవాటాతో సహా కామన్ ఏరియాలో వాటా కలుపుకుని 975.00 చ.అడుగులు విస్తీర్ణపు స్టాల్ప్‌తో డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ ప్రకారం 950.46 చ.అడుగుల విస్తీర్ణపు MBL రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రస్తుతమున్న RCC రూఫ్డ్ నివాస ఫ్లాట్ నం. 103 యావత్తూ. **సరిహద్దులు:** ఫ్లాట్ నం. 103, **ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** 6'-6' వెడల్పు కారిడార్, లిఫ్ట్, మెట్లు మరియు తరువాత ఫ్లాట్ నం. 102, **పడమర:** ఖాళీ.

ప్రదేశం: నిజామాబాద్ — అధీకృత అధికారి
తేది: 19-02-2024 — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సమయపాలన పాటించాలి

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి24: ఆర్మూర్ ఏరియా దవాఖానలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని దవాఖాన సూపరింటెండెంట్ నాగరాజు అన్నారు. పట్టణంలోని ఏరియా ప్రభుత్వ దవాఖానలో బయోమెట్రిక్ హాజరు నమోదు విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం బయోమెట్రిక్ హాజరును ఆయన పరిశీలించారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఖచ్చితంగా బయోమెట్రిక్ ద్వారా తమ హాజరును నమోదు చేసుకోవాలన్నారు.

విజయవంతం చేయాలి

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి24: ఆర్మూర్ మండలంలోని అందాపూర్ గ్రామంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని శనివారం జిల్లా అధికారి అశోక్ పరిశీలించారు. వచ్చేనెల 3,4,5 తేదీల్లో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు.

మహిళ ఆత్మహత్య

కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 24: కమ్మర్‌పల్లికి చెందిన చౌటి లహరి (27) శనివారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదని, ఆమె తల్లి నర్ర సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి..

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి24: ఆర్మూర్ మండలం ఇస్సాపల్లికి చెందిన గామ్ నవీన్(32) గగ్గుపల్లి శివారులో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై అశోక్ కథనం మేరకు.. నవీన్ ఏడు నెలల క్రితం మస్కట్ నుంచి వచ్చాడు. ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. శనివారం గగ్గుపల్లి శివారులో చెట్టుకు ఉరేసుకొని మృతి చెంది కనిపించాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తల్లిదండ్రులు మందలించడంతో ..

మాక్లూర్, ఫిబ్రవరి24: ఒడ్యాట్‌పల్లికి చెందిన మచ్చ నిఖిల్(29) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు. వారు తెలిపిన కథనం ప్రకారం.. మచ్చ నిఖిల్ చెడు వ్యసనాలకు బానిసై అప్పులు చేశాడు. ఈ విషయమై తల్లిదండ్రులు శుక్రవారం రాత్రి మందలించడంతో వారితో గొడవ పడి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. గ్రామ శివారులోని రైలు కింద పడి మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

అదనపు కట్నం కోసం వేధించిన భర్తపై కేసు

రెంజల్, ఫిబ్రవరి 24: మండల కేంద్రానికి చెందిన తన భర్త శ్రీనివాస్ అదనపు కట్నం కోసం వేధిస్తున్నట్లు శనివారం ఆయన భార్య లావణ్య ఫిర్యాదు చేసినట్లు ఏఎస్సై రవీందర్ తెలిపారు. వారికి 12 ఏండ్ల క్రితం పెండ్లి అయ్యింది. పుట్టింటి నుంచి రూ.10 లక్షలు తీసుకురావాలని శ్రీనివాస్ తన భార్యను వేధిస్తున్నాడు. లావణ్య ఫిర్యాదు మేరకు ఆమె భర్తపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై రవీందర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, **AKULA MANEESH GOUD** S/o. **AKULA MARUTHI NANDAN GOUD** R/o. H.No.4-51/4, Ramadugu, Dharpally, Nizamabad, T.S., Change my new name as **JAKRANPALLY MANISH GOUD** S/o. **JAKRANPALLY MARUTHI NANDAN GOUD**
NTZ-318641

CHANGE OF NAME
★I, **AKULA KAVITHA** R/o. H.No. 4-51/4, Ramadugu, Dharpally, Nizamabad, T.S., Change my new name as **JAKRANPALLY KAVITHA** W/o. **JAKRANPALLY MARUTHI NANDAN GOUD**
NTZ-318643

CHANGE OF NAME
★I, **SHATPALLY BOJESHWAR** (Old Name) S/o. **LIMBAIAH,** H.No.1-66/65/36 (V & M) Dharpally, Dist. Nizamabad Telangana State Changed my surname as **CHETPALLY BOJESHWAR S/o.LIMBAIAH** (New Name)
NTZ-324721

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.